www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 27 నవంబర్ 2023

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

విఆర్ఒపై దాడి చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

విఆర్ఒపై దాడి చేసి గాయపరిచిన వారిని కఠినంగా శిక్షించాలని విఆర్ఒల సంఘం రాష్ట్ర నాయకులు మద్దాల బాపూజీ డిమాండ్ చేశారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో సచివాలయంలో పట్టాదారు పాస్ పుస్తకం విషయంలో విఆర్ఒ జబీర్ అహ్మద్‌పై వైసిపి కార్యకర్త నితీష్ దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇటీవల రాష్ట్రంలో ఉద్యోగస్తులపై రాజకీయ నాయకులు దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. ఇటువంటి దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఉద్యోగులపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని ముఖ్యమంత్రికి ఉన్నతాధికారులకి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఉద్యోగులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. దాడులు చేసినవారిపై నాన్ బెయిలబుల్ సెక్షన్లు విధించేలాగా చర్యలు తీసుకోవాలిందిగా ఆయన డిమాండ్ చేశారు. దాడులు కొనసాగితే ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

బటన్ నొక్కి 20 రోజులు..!

రైతు భరోసా కోసం ఎదురు చూపులు

ప్రజాశక్తి-రాజోలు

వైఎస్ఆర్ రైతు భరోసా లబ్ధి జమ చేసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మీట నొక్కి 20 రోజులైనా చాలామంది రైతుల ఖాతాల్లో ఇంకా పడలేదు. దీంతో వారందరికీ ఎదురుచూపులే మిగిలాయి. ఈ నెల 7న పుట్టపర్తిలో జరిగిన కార్యక్రమంలో సిఎం బటన్ నొక్కారు. వెంటనే నేరుగా రైతుల ఖాతాల్లోకి నగదు జమవుతుందని ప్రకటించారు. ఇది జరిగి రెండు వారాలు దాటిపోయినా ఖాళీగానే ఖాతాలు దర్శనమిస్తున్నాయి. పిఎం కిసాన్ నగదు అందినా, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే వైఎస్ఆర్ రైతు భరోసా లబ్ధి మాత్రం చేరలేదని రైతులు వాపోతున్నారు. జిల్లాలో రైతు భరోసా-పిఎం కిసాన్ కింద 1,65,382 మంది రైతులకు రూ.68.03 కోట్లు రావాలి. వీటిలో కేంద్రం 1.56 లక్షల మందికి పిఎం కిసాన్‌లో భాగంగా రూ.31.31 కోట్లు ఇప్పటికే జమ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత వాయిదా కింద 5500 మంది కౌలు రైతులకు రూ.2 వేల చొప్పున దేవాదాయ శాఖ భూములు సాగు చేసే రైతులకు రూ.4 వేల వంతున రూ.37 కోట్లు జమ చేయాల్సి ఉంది.

ధాన్యం ఎండబెడుతున్న రైతులు

యంత్రాలతో ధాన్యం కోస్తున్న రైతులు

మూడు విడతల్లో మొత్తం లబ్ధి

ఏటా మూడు విడతల్లో మొత్తం రూ.13,500 ఇస్తున్నారు. ఇందులో పిఎం కిసాన్ రూ.6 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.7,500 ఇస్తోంది. తొలి విడతగా ఖరీఫ్ పంట వేసే సమయంలో మే నెలలో రూ.7,500 అందిస్తారు. దీనిలో పిఎం కిసాన్ నుంచి రూ.2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5,500 ఇస్తారు. రెండో విడతగా అక్టోబరు, నవంబరులో ఖరీఫ్ కోతల సమయం, రబీ ఆరంభంలో రూ.4 వేలు ఇస్తారు. దీనిలో రూ.2 వేలు పిఎం కిసాన్, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.2 వేలు ఇస్తారు. మూడో విడతగా పంట ఇంటికొచ్చే సమయాన జనవరి, ఫిబ్రవరి నెల్లో పిఎం కిసాన్ కింద రూ.2 వేలు ఇస్తారు.

రబీ అవసరాల కోసం...!

జిల్లాలో ఖరీఫ్‌లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెల కొన్నాయి. వంశధార, నాగావళి నదుల ద్వారా సాగునీటి వ్యవస్థలున్నా నీరందని పరిస్థితి. చెరువులు, ఇతర వనరుల ద్వారా వేసిన పంటను కాపాడు కునేందుకు రైతులు రూ.లక్షలు ఖర్చు చేశారు. అప్పులు సైతం చేశారు. ప్రస్తుతం ఖరీఫ్ కోతల సమయం, రబీ అవసరాలకు ఊరటనిచ్చేలా రెండో విడతగా నవంబరు నెల ముగిసేలోగా ప్రభుత్వాలు రూ.4 వేలు జమ చేయాల్సి ఉంది. దీనిలో పిఎం కిసాన్ కింద రూ.2 వేలు జమయ్యాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన వైఎస్ఆర్ రైతు భరోసా రూ.2 వేలు ఇంకా చాలామంది ఖాతాల్లో పడలేదు.

అరకొరగా ఇచ్చినా.. అందని సాయం..!

జిల్లాలో వరి, ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతుల్లో 90 శాతం కౌలుదారులే. జిల్లాలో సుమారు 1.80 లక్షల మంది కౌలురైతులు ఉండగా... వారిలో 77 వేల మందికి సిసిఆర్‌సి కార్డులు ఇవ్వాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నారు. 60 వేల మందికి మాత్రమే కార్డులు అందించారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ కౌలురైతులకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా అందిస్తుండగా, సిసిఆర్‌సి కార్డుల మంజూరులో జాప్యం, కొంతమంది రైతులకు కార్డులు ఇవ్వడానికి అసలు రైతుల అంగీకారం లేకపోవడం వంటి పరిస్థితుల్లో గడువులోగా రైతుభరోసా పోర్టల్‌లో నమోదుకాక కొంతమంది పథకానికి దూరమయ్యారు. ఉద్యాన పంటల నష్టం అంచనాల్లో కొంతమంది రైతులను విస్మరించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

విభజన హామీల అమలుకు డిమాండ్

ప్రజాశక్తి-ముమ్మిడివరం

విభజన హామీలు అమలు చేయాలని సిపిఎం ఆధ్వర్యాన మహిపాల చెరువు సెంటర్ వద్ద నల్ల జెండాలతో నిరసన తెలిపారు. పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాన నరేంద్ర మోడీ తిరుపతి వచ్చిన్న నేపథ్యంలో రాష్ట్రానికి అన్యాయం చేసిన మోడీ వెనక్కి పోవాలని నిరసన చేపట్టినట్లు చెప్పారు. తిరుమల వెంకన్న సాక్షిగా ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకు రాష్ట్రంలో ఐదు కోట్ల ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్రానికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుదే దుర్గాప్రసాద్, బివిడిఎన్.శ్రీనివాస్, విత్తనాల రాంబాబు, డి.సోమరాజు, పి.శ్రీను, పి.బాలాజీ, టి.శ్రీరామమూర్తి, సత్యనారాయణ, పండు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

లోకేశ్ పాదయాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-ఐ.పోలవరం, కాట్రేనికోన

లోకేశ్ యువగళం పాదయాత్రను అధిక సంఖ్యలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని టిడిపి ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాట్ల సుబ్బరాజు పిలుపునిచ్చారు. ఆదివారం మురమళ్ల పార్టీ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 29న భట్నవిల్లి నుంచి 5 వేల మంది కార్యకర్తలతో లోకేష్‌కు స్వాగతం పలకాలని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, సాగిరాజు సూరిబాబు రాజు, గంజా సుధాకర్, చిలువూరి సుబ్బరాజు, కాకర్లపూడి రాజేష్, సాకా సీతాదేవి, బొంతు శ్రీరాములు, ముదునూరి విజయరామరాజు, వనచర్ల వెంకటేశ్వరరావు, లంకలపల్లి మునిరాజు, సంగాని వీరబాబు, ఉంద్రు గంగాధరం పాల్గొన్నారు. కాట్రేనికోన మండలం రాజుల వీధిలో పార్టీ మండల అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో దాట్ల సుబ్బరాజు మాట్లాడారు. నియోజకవర్గంలో 29, 30ల్లో పాద యాత్ర సాగుతుందని తెలిపారు. చెయ్యేరు సర్పంచ్ చెల్లి సురేష్, నాగిడి నాగేశ్వరరావు, ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, ఆకాశం శ్రీనివాస్, వి.సుధీర్, జొన్నాడ రాజారావు, ఇసుకపట్ల రాంబాబు, జంగా శ్రీను, వాసంశెట్టి రాజేశ్వరరావు, విత్తనాల బుజ్జి, బండారు యేసు, సత్తాల ప్రసాద్, నంద్యాల వెంకటేశ్వరరావు, కోటిపల్లి సత్యనారాయణ, గెద్దాడ శ్రీను, చక్రధర్, అరుణ్ కుమార్, రాజు, వర్మ పాల్గొన్నారు.

డిసెంబర్ 13న యుటిఎఫ్ కౌన్సిల్

ప్రజాశక్తి-అమలాపురం

డిసెంబర్ 13న రావులపాలెంలోని ఎంకెఆర్ కన్వెన్షన్ హాల్లో యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతిబసు తెలిపారు. ఆదివారం అమలాపురం యుటిఎఫ్ హోమ్‌లో నిర్వహించిన సమావేశంలో తొలుత యుటిఎఫ్ సీనియర్ జిల్లా నాయకుడు కె.బ్రహ్మాజీ రావు మరణానికి సంతాపం తెలిపారు. అనతరం జ్యోతిబసు మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ఐ.వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జి, కొత్తపేట ఎంఎల్ఎ జగ్గిరెడ్డి, డిఇఒ కమలకుమారి, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యర్శులు వెంకటేశ్వర్లు, ప్రసాద్, జన విజ్ఞాన వేదిక నాయకులు స్టాలిన్, చల్లా రవికుమార్ హాజరవుతారని తెలిపారు. మధ్యాహ్నం నుండి కౌన్సిల్ సమావేశం జరుగుతుందని ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

బ్రహ్మాజీరావుకు సంతాపం తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని వెంకటాయపాలెం జెడ్‌పి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు 42 మందికి ఆదివారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. సుమారు రూ.15,000 విలువైన ఈ మెటీరియల్‌ను సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమారి రవికుమార్ పంపిణీ చేశారు. ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం సబ్జెక్ట్స్‌కు సంబంధించి మెటీరియల్ అందించారు. విద్యార్థులంతా పదిలో ఉత్తమ ర్యాంకులు సాధించాలని ఆమె సూచించారు. గత సంవత్సరం కూడా స్టడీ మెటీరియల్ ఇచ్చిన వెంకటాయపాలెం హైస్కూల్ మండలంలో ఫస్ట్ వచ్చిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రామకృష్ణ, తిలక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన సభ్యులు

నూకాంబిక ఆలయ అదనపు ఇఒగా కృష్ణ

ప్రజాశక్తి - ఆలమూరు

తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన చింతలూరు నూకాంబిక అమ్మవారి దేవస్థానం ఆలయ అదనపు ఇఒగా ఎం.శివరామకృష్ణను నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం కృష్ణ పెనికేరుకు సంబంధించిన గ్రూప్ లోని వివిధ గ్రామాలకు చెందిన ఆలయాలకు ఇఒగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కష్ణ మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి వచ్చే యాత్రికులకు సకల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అమ్మవారి దర్శనం, తీర్థ, ప్రసాదాలు అందజేస్తామన్నారు. పెద్దలు, ఆలయ ధర్మకర్తల మండలి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

రుద్రకాంత్ కుటుంబానికి రాణి పరామర్శ

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలోని 7వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి మండపల్లి రుద్రకాంత్ కుటుంబాన్ని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి ఆదివారం పరామర్శించారు. కిడ్నీ వ్యాధితో మరణించిన రుద్రకాంత్ తండ్రి సైమన్ ప్రసాద్ మృతదేహానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండపల్లి రవికుమార్, గ్రంధి శ్రీనివాస్, ఇ.అయ్యప్ప, కొల్లి వరలక్ష్మి, కె.భాస్కరరావు, ఎం.సుధాకర్ రావు, మండపల్లి సంజీవరావు, దార్ల అబ్రహాం, గుడిమెట్ల శ్రీను, ఎం.వేణు, కొల్లి రవి, కె.సుబ్బారావు నివాళులర్పించారు.

కార్టూ'నిజం'

అబ్బే మేం వెయిట్ చేస్తోంది స్కూల్ బస్ కోసం కాదంకుల్.. స్కూల్ ఆటో కోసం..!!

కిడ్నీ వ్యాధిగ్రస్తునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కొత్తపేట

కిడ్నీ సమస్యతో బాధ పడుతున్న యువకునికి పలువురు ఆదివారం రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. బిళ్లకుర్రు శివారు మట్టపర్తివారి పాలెంకు చెందిన మట్టపర్తి వెంకటేష్ కొద్ది రోజుల నుంచి కిడ్నీ సమస్యతో బాధ పడుతున్నాడు. వైద్యులు రెండు కిడ్నీలు పాడైపోయాయని తెలిపారు. యువకుని తల్లి ఒక కిడ్నీ దానం చేయడానికి ముందుకొచ్చారు. కిడ్నీ మార్పిడికి సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారు. విషయం తెలుసుకున్న శెట్టిబలిజ సంఘ సభ్యులు ఈ ఆర్థిక సాయాన్ని యువకునికి అందించారు. ఇంకా ఎవరైనా దాతలు ముందుకొచ్చి ఆ యువకుడికి వైద్యం కోసం ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఎవరైనా సహాయం అందించేవారు ఫోన్ పే నంబర్‌కు 9391504743కు సాయం చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు బొక్కా ప్రసాద్, సెక్రటరీ శీలం కొండబాబు, ఖండ్రిగ ఉప సర్పంచ్ కడలి పార్థ సారథి, జాయింట్ సెక్రటరీ కడలి బీమా, రాయుడు బాబీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముషిణి వెంకట రమణ, దంగేటి సాయి, రాయుడు కార్తీక్, దంగేటి వెంకటేశ్వరరావు, కుడిపూడి గణపతి, ఇళ్ల సురేష్, ఇళ్ల కృష్ణార్జునరావు, ఇళ్ల పల్లంశెట్టి, ముషిణి నాని, లక్ష్మణ్, దివాకర్ పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ విలువలను కాపాడాలి

భారత రాజ్యాంగ విలువలను కాపాడాలని పలువురు పిలుపు ఇచ్చారు. ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా సభలూ, సమావేశాలూ నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రామచంద్రపురం భారత రాజ్యాంగాఇన్న పరిరక్షించుకోవాలని ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు పిలుపు ఇచ్చారు. పామర్రు హైస్కూల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. నేడు పాలకులు అనుసరిస్తున్న విధానాలు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని, రాజ్యాంగ విలువలను రాజకీయ నాయకులు అమలు చేయడం లేదన్నారు. రాజ్యాంగ విలువలను అందరం కాపాడినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. పట్టణంలోని మెయిన్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వి.గోపాలరావు, సిఐటియు నాయకులు ఎన్.బలరాం, సిపిఐ నాయకులు పి.రాములు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వై.రామరాజు, కార్మికులు పాల్గొన్నారు. ఎంపిపి అంబటి భవాని, ద్రాక్షారామం సర్పంచ్ కొత్తపల్లి అరుణ, నెహ్రూ, రాంబాబు, డాక్టర్ పివివి.సత్యనారాయణ, చొప్పెల్ల వెంకన్నబాబు, రేవు నాగేశ్వరరావు, గుబ్బల శ్రీను, రామకష్ణ నివాళులర్పించారు. **అమలాపురం** కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థుల చేత భారత రాజ్యాంగ ప్రవేశిక అంశాలంప ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జెసి నుపుర్ మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని ప్రశంసించారు. రాజ్యాంగం విలువలను నిలబెట్టడానికి పౌరులందరూ కృషి చేయాలని జెసి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు, ఆర్‌డిఒ జి.కేశవవర్ధన్ రెడ్డి, డిఆర్‌డిఎ పీడీ డాక్టర్ వి.శివశంకర్ ప్రసాద్, సోషల్ వెల్ఫేర్ జెడి పి.జ్యోతిలక్ష్మిదేవి, డిఇఒ కమల కుమారి, కలెక్టరేట్ ఎఒ కె.విశ్వేశ్వరరావు పాల్గొన్నారు. **అల్లవరం** మండలం గోడి పంచాయతీలో ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ రాజ్యాంగ దినోత్సవంలో మాట్లాడారు. స్థానిక సర్పంచ్ తోట శ్రీదేవి, పంచాయతీ సెక్రెటరీ రవిరాజ్, తోట నరసింహారావు పాల్గొన్నారు. **మండపేట** ఏడిదలో సర్పంచ్ బురిగ ఆశీర్వాదం, వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిలుకూరి బుజ్జి, పైడిమళ్ల పెద్దబ్బులు, రామిశెట్టి శ్రీహరిబాబు, కురుపుడి రాంబాబు, వల్లూరి రామకృష్ణ, పలివెల సుధాకర్, బూరిగ జానీ, తేలు శీను, విసుపురెడ్డి శివ, పరమటి తరుణ్, పైడిమల్ రాజు, తాతపూడి రాజు పాల్గొన్నారు. **అయినవిల్లి** ముక్తేశ్వరంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది బడుగు భాస్కర్ జోగేష్ రాజ్యాంగ రచనలో అంబేద్కర్ కృషిని వివరించారు. గిడ్ల వెంకటేశ్వర రావు, మద్దా చంటిబాబు, సరెళ్ల సత్యనారాయణ, వస్కా శ్యామ్‌సుందర్, బొక్కా రామచంద్రరావు, గుమ్మళ్ల సాగర్, కుంచే చంద్రకాంతుడు, మోర్త సత్తిబాబు, కుసుమ బహుగుణ, మెల్లం సత్యనారాయణ, కోరపు మురళి, బడుగు వెంకటేష్, పరమట నాని, బడుగు అగ్ని పాల్గొన్నారు. **ఆలమూరు** చెముడులంకలో వెటర్నరీ అసిస్టెంట్ బడుగు సురేంద్ర, వస్కా ముసలయ్య, బద్ద బాలరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బిఎస్‌పి కొత్తపేట నియోజకవర్గ అధ్యక్షుడు గుర్రపు కొత్తియ్య, నేతలు అవినాష్, వీర ప్రతాప్, ఈశ్వర్, సుకుమార్ పాల్గొన్నారు. **కాట్రేనికోన** సర్పంచులు గంటి వెంకట సుధాకర్, సలగల అప్పారావు, నల్ల నరసింహమూర్తి దినోత్సవాల్లో పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** ఎన్.కొత్తపల్లిలో మాల మహానాడు మండల కన్వీనర్ కొంకి వెంకట బాబ్జి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్ కుంచే చిట్టికుమారి, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కుంచే చిన్ని, కొంకి బాలకృష్ణ, రాజారావు, నందిక రమేష్, కొండేపూడి నరసింహమూర్తి, సాధనాల సురేంద్ర, గోసంగి శ్రీనివాసరావు, నేరేడుమిల్లి రాజు, నూకపెయ్యి ధనబాబు పాల్గొన్నారు. **అంబాజీపేట** అమలాపురం స్పెషల్ కోర్టు న్యాయమూర్తి పులిదిండి వెంకట ప్రసాదరావు పే బ్యాక్ టు సొసైటీ ఆధ్వర్యాన బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన దినోత్సవంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నక్కా బాస్కర్, వాసంశెట్టి చినబాబు, డివివి.సత్యనారాయణ, పివి.సత్యనారాయణ, మహ్మద్ ఆరిఫ్, నెల్లి వెంకటరమణ, ఎ.నారాయణమూర్తి, అరిగెల బలరామూర్తి, గోసంగి సత్యనారాయణ, నూకపెయ్యి చిన్న, పత్తి దత్తుడు, సుంకర నాయుడు, చింతపల్లి వెంకటేశ్వరరావు, బీర సురేష్, కోట సత్తిబాబు, ఉందుర్తి నాగబాబు, మైలే ఆనందరావు, మట్టా వెంకటేశ్వ రరావు, నాగవరపు అన్నవరం, కత్తుల బాబులు, సత్యాల కొండలరావు, శశి పాల్గొన్నారు. **ముమ్మిడివరం** జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ రహంతుల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. రాజ్యాంగంలో పొందుపరచిన ప్రాథమిక హక్కులు, విధులు పట్ల పౌరులంతా అవగాహనతో మెలగాలని సూచించారు. సీనియర్ అడ్వకేట్ దోనిపాటి ఆంజనేయులు, బీర ప్రసాద్‌బాబు, దాసరి సత్యనారాయణ, పివివి.సత్యనారాయణ, కాశి సింహాద్రి, సిద్ధార్థ కుమార్, పోలిశెట్టి రాజేష్, అయినవిల్లి వలియా బాబా, పి.నరేష్, వడ్డి త్రిమూర్తులు, ముమ్మిడివరం ఎస్ఐ శివ ప్రసాద్ పాల్గొన్నారు.

రామచంద్రపురం సభలో ప్రసంగిస్తున్న ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు

అయినవిల్లిలో..

అంబాజీపేటలో జడ్జి ప్రసాదరావు తదితరులు

పామర్రులో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని పామర్రు హైస్కూల్లో ప్రముఖ వైద్యులు డాక్టర్ కాదా వెంకట రమణ ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం రోజున అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ వెంకటరమణ ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, వైద్యులు డాక్టర్ బాబ్జి, జెడ్‌పిటిసి ఓబులనేని వరలక్ష్మి, ఎంపిపి పంపన నాగమణి, వైసిపి నాయకులు రేవు శ్రీను, పెట్టా శ్రీను, బత్తుల అప్పారావు, తోకల శ్రీనివాస్, వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఇళ్ల సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ వాసంశెట్టి వెంకటలక్ష్మి సూరిబాబు, టిడిపి నాయకులు గరికిపాటి సూర్యనారాయణ, కొమరిన వీర్రాజు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కస్తున్న మంత్రి వేణు గోపాల కృష్ణ

నేడు ప్రజా ఫిర్యాదుల వేదిక స్పందన

అమలాపురం : అమలాపురం కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో సోమవారం జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన-జగనన్నకు చెబుదాం కార్యక్రమం యథావిధిగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు పొందాలని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

వికలాంగులపై ఎడి చిన్నచూపు

అమలాపురం : వికలాంగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న తమను విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ జిల్లా సహాయ సంచాలకులు రామ్ కుమార్ చిన్నచూపు చూస్తున్నారని ఎపి దివ్యాంగుల మహా సంఘటన్ అధికార ప్రతినిధి నిమ్మకాయల సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి అధికారి వికలాంగులకు అందుబాటులో లేకపోతే సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగుల దినోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.30,000 మాత్రమే గ్రాంట్ చేసిందని సహాయ సంచాలకులు చెప్పగా వికలాంగుల దినోత్సవానికి మూడు జిల్లాలకు రూ.30,000 ఏమి సరిపోతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

నేరాలు ఘోరాలు

నిరాశ్రయులైన బాధిత కుటుంబం

అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

అగ్ని ప్రమాదానికి తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఏలేశ్వరం శివారు ఏలేరు రిజర్వాయర్ రోడ్లో ఆదివారం సాయంత్రం ఈ ప్రమాదం జరిగింది. బాధితుడు కాబాసి వీరన్న తెలిపిన వివరాలు ప్రకారం.. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఒక్కసారే మంటలు వ్యాపించాయన్నారు. దీంతో ఇంట్లో ఉన్న సామాన్లు తీసుకోవడానికి కూడా అవకాశం లేదని, కట్టుబట్టలతో పిల్లలను తీసుకుని బయటపడ్డామని కన్నీరు పెట్టుకున్నాడు. ఈ ప్రమాదంలో సామాన్లతోపాటు ఇంటి నిర్మాణం కోసం దాచుకున్న రూ.50 వేల నగదు కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి చుట్టూ పెద్ద పెద్ద చెట్లు ఉన్నందున చుట్టుపక్కల ఇళ్లకు ఎటువంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారను. కట్టుబట్టలతో మిగిలిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు. స్థానికులు ప్రత్తిపాడు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించిన అగ్నిమాపక వాహనం వచ్చేసరికి ఇల్లు కాలిపోయిందని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నల్లజర్ల

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని అచ్చన్నపాలెం 16వ నెంబరు జాతీయ రహదారిపై జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లజర్ల వైపు నుంచి రాజమహేంద్రవరం వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్న వ్యక్తిని ఏలూరు వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. నల్లజర్ల పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకుని మృతిని వివరాల కోసం ఆరా తీస్తున్నారు.

విద్యార్థుల పట్ల హెచ్ఎం అసభ్య ప్రవర్తన

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ఎస్.అగ్రహారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వంతు భీమరాజు పాఠశాల విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తన చేపట్టిన ఉదాంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రధానోపాధ్యాయుడు తీరును విద్యార్థులు వారి వారి తల్లిదండ్రులకు వివరించడంతో ఆయనను నిలదీశారు. ఈ విషయంపై ఎంఇఒను వివరణ కోరగా జరిగిన ఉదంతంపై ఉన్నతాధికారులకు నివేదికను పంపించినట్లు తెలిపారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట - పిఠాపురం మధ్యలో ఆదివారం గుర్తు తెలియని సుమారు 50 నుంచి 55 ఏళ్ళ వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు సామర్లకోట రైల్వే పోలీసులు గుర్తించారు. మృతదేహం నడుం వరకూ రెండు ముక్కలు అయ్యి గుర్తు పట్టుటకు వీలులేకుండా ఛిద్రం అయ్యిందని, మృతుని వంటిపై కాఫీ రంగు ప్యాంటు తప్ప ఇతర ఆధారాలు ఏమీ లేవన్నారు. రైల్వే కీమెన్ వీరగోవిందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సామర్లకోట రైల్వే ఎస్ఐ బి.లోవరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండల కేంద్రం ఆత్రేయపురం మహాత్మా గాంధీ జూనియర్ కళాశాలలో 1972-73లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. పాతపాటి సత్రాజు, ముదునూరి సీతారామరాజు, చేకూరి కృష్ణంరాజు, ముదునూరి సత్యనారాయణ, నంబూరి కృష్ణంరాజు, కరుటూరి ప్రసన్న, పానకాలరావు, జుజ్జవరపు వీరన్నచౌదరి, బలుసు కృష్ణభగవాన్, కరుటూరి పానకాలరావు, అన్నంరాజు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌సి ఇజ్రాయిల్

మాదిగ ఉప కులాల సభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- అమలాపురం (అల్లవరం)

కొంకాపల్లిలో డిసెంబర్ 11న నిర్వహించే మాదిగ ఉప కులాల మహాసభ పోస్టర్‌ను అల్లవరం మండలం గోడి గ్రామంలో ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ ఆదివారం ఆవిష్కరించారు. హైదరాబాద్ నిర్వహించిన మహాసభలో మన బలం చూసి కేంద్ర ప్రభుత్వం ఎస్‌సి వర్గీకరణ సంబంధించి కమిటీ ఏర్పాటు చేసిందని ఆయన గుర్తు చేశారు. ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించుకోవచ్చన్నారు.

పారిశుధ్యం, తాగునీటిపై ప్రధాన దృష్టి

ప్రజాశక్తితో డిపిఒ వి.కృష్ణకుమారి

ప్రజాశక్తి-అమలాపురం

ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లాలోని అన్ని పంచాయితీల్లో పారిశుధ్యం, తాగునీటి సౌకర్యాలు పైనే ప్రధానంగా దృష్టి సారించామని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పంచాయతీ అధికారి వి.కృష్ణకుమారి అన్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించి కొన్ని కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో 22 మండలాల్లో 385 గ్రామ పంచాయతీలు ఉన్నాయని అన్నారు. గ్రామ సచివాలయాల వ్యవస్థ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావడంతో ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారమవు తున్నాయన్నారు. ఇంకా పలు అంశాలను ఆమె వెల్లడించారు.

పారిశుధ్యంపై ఎటువంటి దృష్టిని సారించారు.

జిల్లాలోని అన్ని పంచాయతీల్లో తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం, డ్రైనేజీల క్లీనింగ్ కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగించేందుకు ప్రభుత్వం 'మనం మన పరిశుభ్రత' అనే కార్యక్రమాన్ని చేపట్టింది. అంతేకాకుండా జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి గ్రామంలో కూడా క్లాప్ మిత్ర ల సహాయంతో ప్రత్యేక శానిటేషన్ చర్యలు చేపట్టడంజరిగింది. కరోనా సమయంలో ప్రధానంగా పారిశుధ్యం నిర్వహణలో మెరుగుదల కనిపించింది.

తాగునీటిని సక్రమంగా అందిం చేందుకు ఎటువంటి చర్యలు చేపట్టారు.

జిల్లాలో వేసవికాలంలో తప్ప తాగునీటి సమస్య పెద్దగా లేదు.గ్రామాల్లో త్రాగు నీటి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఆర్డబ్ల్యూఎస్ సహకారంతో సిపిడబ్ల్యూఎస్ స్కీమును జిల్లాలో పలు గ్రామాల్లో అమలు చేస్తున్నాము. ఈ పథకం ద్వారానే జిల్లాలోని అమలాపురం మండలం పేరూరు చిందాడగరువు గ్రామాల నుండి పైప్ లైన్లు ద్వారా 30 గ్రామాలకు పైగా తాగునీటి ని అందిస్తున్నాం.

అలాగే పిడబ్ల్యూఎస్ స్కీం లో భాగంగా పంచాయతీలోనే మోటర్ల ద్వారా భూగర్భ జలాలు తోడుకొని వాటిని శుద్ధి చేసి తాగునీరు అందించడం జరుగుతుంది. గ్రామాల్లో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ పెద్దలు, వార్డు సభ్యుల సహకారంతో గ్రామ సభలు జరిపి జల సంరక్షణపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాం. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తాగు నీటి వనరులను సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో తాగు నీటి పైపులు మరమ్మతులు, మంచినీటి పథకం ట్యాంకులు పరిశుభ్రత, తాగునీటి పరీక్షలు జరుపుతున్నాం. సచివాలయ సిబ్బంది ద్వారా ఇది నిరంతరంగా జరుగుతుంది.

పన్నుల వసూలు ఎలా జరుగుతున్నాయి.

జిల్లాలోని ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి అభివద్ధికి సహకరించాలి. పన్నుల రూపేణా జిల్లాలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 90శాతం పన్నులు వసూలు అయ్యాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్ను వసూలుకు డిమాండ్ నోటీసులు జారీ చేసే పనిలో సిబ్బంది ఉన్నారు. పన్నులను త్వరితగతిన వసూలు చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

వీధిలైట్ల నిర్వహణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.

వీధి లైట్ల నిర్వహణ పట్ల కొన్ని సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఫిర్యాదులు కూడా చాలా ప్రాంతాల నుంచి వస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో వెలగడం, మరికొన్ని ప్రాంతాల్లో వెలగక పోవడం, చాలా చోట్ల వెలుగుతూనే ఉండడం వంటి సమస్యలు వస్తున్న నేపథ్యంలో స్థానిక పంచాయితీ, సచివాలయ సిబ్బందే నిర్వహణ బాధ్యతలు చేపట్టి సమస్యలు పరిష్కరిస్తాం .విద్యుత్తు విడి పరికరాలు ప్రభుత్వం సరఫరా చేస్తుంది.వీధిలైట్లు సమస్యలు వచ్చిన వెంటనే పరిస్కారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం.

14, 15వ ఆర్థిక సంఘం నిధులను ఎలా ఖర్చు చేస్తున్నారు.

14వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి గడువుని ప్రభుత్వం మరో ఏడాది పాటు పెంచింది. 14వ ఆర్థిక సంఘం నిధులు ఫ్రీజ్ చేసి మళ్లీ రిలీజ్ చేశారు. ఖర్చు చేయడం కూడా జరిగింది.

అలాగే 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గైడ్ లైన్స్ ప్రకారం సిఎఫ్ఎంఎస్ విధానంలో ఖర్చు చేస్తాం. పంచాయతీలకు ఉన్న విద్యుత్తు బకాయిలను చెల్లించే విధంగా ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. మిగిలిన నిధులను గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక ప్రకారం తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం నిర్వహణ, సిసి రోడ్లు బరేల్ గ్రౌండ్ ల అభివృద్ధికి ఖర్చు చేయాల్సి ఉంది.

వైసిపి అసంతృప్తులకు టిడిపి ఆహ్వానం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ప్రతిపాడు ఎంఎల్ఎ నిరంకుశల విధానాలు నిరసిస్తూ వైసిపికి ఇద్దరు ఎంపీటీలు, సర్పంచ్, ఎంపిటిసి సభ్యురాలు రాజీనామా చేసిన విషయం విదితమే. వైసిపికి రాజీనామా చేసిన నేతలను ప్రత్తిపాడు టిడిపి ఇన్‌ఛార్జి రుపుల సత్యప్రభ తమ అనుచరులతో కలిసి వెళ్లి టిడిపిలోకి రావలసిందిగా ఆహ్వానించారు. ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, రౌతులపూడి ఎంపిపి గంటుమళ్ళ రాజ్యలక్ష్మి, భద్రవరం ఎంపిటిసి సభ్యుడుకొప్పుల బాబ్జి, తూర్పు లక్ష్మీపురం సర్పంచ్ డాక్టర్ వీరంరెడ్డి నాగ భార్గవి వైసిపికి రాజీనామా చేసిన వారిలో ఉన్నారు. వారిని ఆదివారం సత్యప్రభ పెద్దనాపల్లిలోని గొల్లపల్లి బుజ్జి స్వగృహంలో కలసి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎంఎల్ఎ అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా టిడిపితో కలిసి పని చేస్తామని, పార్టీలో ఆహ్వానించిన టిడిపి శ్రేణులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే తమ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి అందరితో చర్చించిన తర్వాత టిడిపిలో చేరుతామని వారు పేర్కొన్నారు.

బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి - కడియం

మురమండ గ్రామానికి చెందిన బోయిన శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో ఆయన భార్య అనితకు వైఎస్ఆర్ బీమాలో వచ్చిన రూ.5 లక్షల చెక్కును సర్పంచ్ అయినవల్లి రుక్మిణి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి మెల్లిమి మంగ, వైసిపి గ్రామ అధ్యక్షుడు గారపాటి బుజ్జిబాబులు ఆదివారం అందించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు పల్లి ప్రసాద్, బిళ్ళకుర్తి గంగాజల, కొప్పాక రమణ, యండమూరి ముత్యాలరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ శింగన సత్యనారా యణ, వాలంటీర్లు లక్ష్మి, లలిత, స్రవంతి, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

ఓర్వలేకే వైసిపిపై విమర్శలు

ప్రజాశక్తి - సీతానగరం

జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్ష టిడిపి నాయకులు వైసిపి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని వైసిపి మండల కన్వీనర్ గంటా శ్రీను, ఎంపిపి గుర్రాల జ్యోస్నా, కో కన్వీనర్ కరుటూరి శ్రీహరి బాబు అన్నారు. స్థానికంగా ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడు కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన బొడ్డు వెంకటరమణ చౌదరి రోడ్డు నిర్మాణం వల్లే యువకుడు మృతి చెందాడని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతుందని, సీతానగరం మండలంలో దశాబ్దాల కాలంగా కలగా మిగిలిపోయిన సీతానగరం నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం పనులను చూసి ఓర్వలేక అధికార పార్టీపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి సీతానగరంలో జరుగుతుందన్నారు. టిడిపి పాలనలో ఇసుక దోపిడి రవాణాలో లారీ ప్రమాదాల్లో ఎంతో మృతి చెందారన్నా విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. 2014 ఎన్నికల్లో వైసిపి తరపున పోటీ చేసి ఓడిపోయిన మీరు నిన్నటి వరకూ ఎక్కడకు వెళ్లారో తెలియదన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓడిపోతే మళ్ళీ ఎక్కడకు వెళ్తారో తెలియదని విమర్శించారు. ప్రభుత్వ అనుమతులతోనే కూనవరం సుద్దమెట్ట పేల్చి, రవాణా చేయడం జరుగుతుందన్నారు. సందేహాలు ఉంటే అధికారుల నుంచి సమాచారం తెలుసుకోవాలన్నారు. ఇళ్ళ స్థలాల లబ్ధిదారులకు మేలు చేయడానికి సుద్దమెట్టను తవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్యాలు, నాయకులు వలవల వెంకట రాజు, చల్లమళ్ళ సుజీరాజు, మద్దాల కొండలరావు, బంగారయ్య, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో కార్తీక పౌర్ణమి సందడి

ప్రజాశక్తి - కడియం

పలుగ్రామాల్లో ఆదివారం కార్తీక పౌర్ణమి సందడి నెలకొంది. స్థానిక శివాల యాల్లో తెల్లవారుజాము నుంచి మహిళలు బారులు తీరారు. నూతనంగా పెళ్లయిన వధువులు సాయంత్రం వేళ పూలు, పండ్లు, పిండెలుతో కూడిన వాయనాలను సమర్పించి ఆనవాయితీ కొనసా గించారు. గ్రామా లు సుభిక్షం గా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండా లని రాత్రి జ్వాలాతోరణ కార్యక్రమాలు నిర్వహించారు.

తీరాన్ని తవ్వేస్తున్నారు..

జోరుగా బొండు ఇసుక తరలింపు
ప్రభుత్వాదాయానికి గండి
పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

తీర ప్రాంతంలో బొండు ఇసుకను ఇష్టానుసారం తవ్వేస్తూ అక్రమార్కుల జేబులు నింపుకుంటున్నారు. అనుమతులు లేకుండా ప్రభుత్వాదాయానికి అధికారులు గండి కొడుతున్నారు. యు.కొత్తపల్లి మండలంలో సముద్ర తీర ప్రాంతం అతి దగ్గరలో గత కొన్నాళ్లుగా అక్రమంగా బొండు మట్టి, ఇసుక వ్యాపారం కొనసాగుతోంది. ఎటువంటి అనుమతులూ లేకుండా ఇష్టారాజ్యంగా పోటా పోటీగా ఎక్కడకక్కడ ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేశారు. ఇతర ప్రాంతాలకు అధిక రేట్లకు వాహనాలపై తరలిస్తున్నారు. అధిక శాతం పొన్నాడ గ్రామపంచాయతీ పరిధిలోనే అక్రమంగా బొండు ఇసుక వ్యాపారం కొనసాగుతున్నట్లు ప్రజలు చెబుతున్నారు. జెసిబిల సాయంతో తాటి చెట్టు లోతు తవ్వేస్తున్నారు. ఈ బొండు ఇసుక కొత్తగా నిర్మించుకుంటున్న ఇళ్లకు పునాదుల్లో వేసుకునేందుకు ప్రస్తుతం అధిక గిరాకీ. దీనిని దృష్టిలో పెట్టుకున్న అక్రమార్కులు ర్యాంపుల వద్ద అధిక రేట్లకు ఇసుకను అమ్ముతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం చెప్పిందే పాఠం చెబుతున్నారు. తమ దృష్టికి రాలేదని వస్తే చర్యలు తీసుకుంటామని మాటలు చెబుతూ కాలాపన చేస్తున్నారు. రాత్రీ పగలూ తేడా లేకుండా వందలాది లారీలతో, రూ.కోట్ల విలువైన అక్రమ ఇసుకను తరలిస్తున్నారు. తీర ప్రాంత సమీపంలో నాలుగు చోట్ల ఈ రవాణా జరుగుతున్నట్లు సమాచారం. ఒక్కొక్కరూ ఒక్కొక్క నాయకుని మద్దతుతో ఈ అక్రమ బొండు ఇసుక రవాణా చేస్తున్నారు. అధిక లోతు ఇసుకను తవ్వేయడంతో రానున్న రోజుల్లో పర్యావరణానికి ప్రమాదమని చెపుతున్నారు. లారీలపై వెళుతున్న బొండు ఇసుకపై టార్పాలిన్లు సరిగ్గా కప్పకపోవడంతో రోడ్డుపై ప్రయాణించే వాహనదారులపై ఇసుక రేణువులు కళ్లలో పడడంతో ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనదారులు తెలుపుతున్నారు ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు జోక్యం చేసుకుని తీరప్రాంత సంపదను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

లారీలపై తరలి వెళ్తున్న బొండు ఇసుక

తీర ప్రాంతంలో అక్రమంగా తవ్వేసిన బొండు ఇసుక

ఎన్ఎంఎంఎస్ పరీక్షకు విశేష స్పందన

ప్రజాశక్తి-కొత్తపేట

ఎపి స్కూల్ అసిస్టెంట్ అసోషియేషన్ ఆధ్వర్యాన ఆదివారం నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ నమూనా పరీక్షలకు విశేష స్పందన లభించిందని జిల్లా సైన్స్ అధికారి జివిఎస్.సుబ్రహ్మణ్యం తెలిపారు. జిల్లాలో 1500 మంది విద్యార్థులు వివిధ పాఠశాలలు, సెంటర్లలో ఈ పరీక్ష రాశారని తెలిపారు. కొత్తపేట మండలం, రావులపాలెం మండలం నుంచి 400 మంది విద్యార్థులు హాజరైనట్టు పరీక్ష నిర్వాహకులు ఆదివారపుపేట వెంకటేశ్వరరావు, బండారు శేషు, నంబు సూరిబాబు, బండారు వెంకటేశ్వరరావు తెలిపారు. నమూనా ప్రశ్నపత్రాలను కొత్తపాలెం ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎన్ఎస్ఆర్.శర్మ, స్టాఫ్ సెక్రటరీ బి.పార్వతీ శంకర రావు, సిబ్బంది ఆవిష్కరించారు.

నేడు కళాకేంద్రంలో వేణుగాన కచేరి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలోని వెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో డాక్టర్ మండా అనంత కృష్ణ (తిరుపతి) వేణుగాన కచేరీ నిర్వహించడం జరుగుతుందని విజయ శంకర్ ప్రభుత్వ సంగీతం మరియు నృత్య పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.నాగలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెరవలి జయభాస్కర్ (హైదరాబాద్) మదంగంపై, పెరవలి నందకుమార్ (గుంటూరు) వయోలిన్ పై, ఎం. హరిబాబు (గుంటూరు) ఘటం పై సహకరిస్తారని తెలిపారు. టూరిజం ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో డిసెంబరు 10, 11, 12 తేదీల్లో విజయవాడలో జరిగే కృష్ణవేణి సంగీత నీరాజనం మ్యూజిక్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆమేరకు రాష్ట్రంలో ఆరు (6) విశిష్టమైన బొబ్బిలి, రాజమహేంద్రవరం, లేపాక్షి, ముువ్వ, నెల్లూరు, కర్నూల్ లలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. సోమవారం సాయింత్రం 4 గంటల నుంచి 6.30 గంటల వరకూ ఈ కార్యక్రమం ఉంటుందని వివరించారు.

సత్యవతి మృతికి ఎంఎల్ఎ వేగుళ్ల సంతాపం

ప్రజాశక్తి-మండపేట

వైద్యులు డాక్టర్ పాలడుగు సత్యవతి మృతికి ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీ వరప్రకాష్, పట్టణ టిడిపి అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు ఆదివారం సంతాపం తెలిపారు. ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి

ప్రజాశక్తి - రాజానగరం

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ జక్కంపూడి రాజా

గతంలో ఎన్నడూ లేనివిధంగా హౌసింగ్ బోర్డు కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఎంఎల్ఎ జక్కంపూడి రాజా అన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆదివారం అంబేద్కర్ పేరిట పార్కును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ కమిషనర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ రూ.1.20 కోట్లతో అంబేద్కర్ స్పోర్ట్స్ అరీనా పార్కును నిర్మించడం జరిగిందని వివరించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీ రాజమహేంద్రవరం కార్పొరేషన్‌లో విలీనం అయిన తరువాత రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. లాలాచెరువు ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు నగరపాలక సంస్థలో ఏటువంటి ప్రయోజనాలు కల్పిస్తామో అటువంటి ప్రయోజనాలు కల్పించే విధంగా నేడు అంబేద్కర్ స్పోర్ట్స్ ఆరీనా పార్క్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. జక్కంపూడి రాజా మాట్లాడుతూ లాలా చెరువు గ్రామం ప్రారంభమయ్యి 35 ఏళ్లు గడిచిన గతంలో ఎవ్వరూ చేయనివిధంగా తక్కువ కాలంలోనే పెద్ద ఎత్తున నిధులను రాబట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. కాలనీలో ఇప్పటికే స్పిన్నింగ్ మిల్క్ దగ్గరలో ఉన్న పార్క్ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గోదావరి నీటిని తాగునీటిగా అందించేందుకు కమిషనర్ దినేష్ కుమార్ అన్ని చర్యలు తీసుకున్నారని త్వరలోనే వాటికి సంబంధించిన పనులు ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మేడా గురుదత్త ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఓటరు నమోదుపై స్వీప్ కార్యక్రమం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ నియోజక వర్గ పరిధిలో సోమవారం ఉదయం 9.00 గంటలకు ఓటరు నమోదుపై "స్వీప్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రూరల్ తహశీల్దార్ పి. చిన్నా రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, డిఆర్ఒ జి.నరసింహులు, రాజమండ్రీ రూరల్ నియోజక వర్గ ఈఆర్ఓ ఎస్‌డిసి ఎస్. సరళ వందనం, మండల స్పెషల్ ఆఫీసర్ కెఎస్.జ్యోతి తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ నుంచి డి మార్ట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బైక్ ర్యాలీ ఉదయం 8.30 గంటల నుంచి 9 గంటల వరకూ జరుగుతుందని తెలిపారు.

యానాం వార్తలు

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ గొల్లపల్లి అశోక్

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

భారత రాజ్యాంగ దినోత్సవంను ఆదివారం యానాంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యానాం ఓల్డ్ బస్టాండ్ లో గల అంబేద్కర్ విగ్రహానికి యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అలాగే స్థానిక అంబేద్కర్ విజ్ఞాన్ భవన్ ప్రాంగణంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యానాం ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ భిన్నమతాలు, సంస్కృతులు గల దేశానికి అంబేద్కర్ తన అపారమైన మేదస్సు, దూరదష్టితో సమున్నతమైన రాజ్యాంగంను అందించారని తెలిపారు. ఈ రోజు దేశ ప్రజలు స్వేచ్ఛ, సమానత్వంతో ఐకమత్యంగా ఉన్నారంటే అది కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణం అన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రజలకు హక్కులు కల్పించిన గొప్ప రాజనీతి జ్ఞుడు అంబేద్కర్ అని కొనియాడారు. దళిత, పేద బడుగు బలహీన వర్గాలకు మాత్రమే కాకుండా దేశ ప్రజలందరి అభ్యున్నతిని దష్టిలో పెట్టుకుని రాజ్యాంగం రూపొందించి ప్రపంచ వ్యాప్తంగా మన్ననలు పొందిన గొప్ప మేదావి అంబేద్కర్ అన్నారు. యువత, విద్యార్థులు అంబేద్కర్ ను అందరూ స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. విద్య ప్రాముఖ్యతను అందరూ గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పండు సిద్దార్థ్ కుమార్, చెక్కల అరుణ్ కుమార్, కొంకే రవి కుమార్, బోడపాటి సురేష్, కోరుకొండ ప్రసాద్ రావు , కొల్లు మాధవ స్వామి, సబ్బతి లోకేష్ ,చెక్కల అరుణ్ కుమార్,కపావతి, అజయ్ కుమార్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ఐఎఎస్ అధికారి కేశవన్ ను కలిసిన ఎఫ్‌టిసిఎల్ఆర్ ఉద్యోగులు

యానాంలో పుదుచ్చేరి ఐఎఎస్ పర్యటన

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరికి చెందిన ఐఏఎస్ అధికారి, యానం ఎన్నికల జాబితా పరిశీలకుడు కేశవన్ గత రెండు రోజులుగా యానాంలో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో అన్ని పోలింగ్ బూత్ లను ఆయన ఆర్ఎఒ మునిస్వామి తో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఫ్ టి సి ఎల్ ఆర్ ఉద్యోగులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి తమ సర్వీసులను క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు.

పథకాల పేర్లు మార్చి ప్రభుత్వం మోసం

ప్రజాశక్తి-మండపేట

పేద ముస్లిం యువతుల వివాహాలకు ఆర్థిక సాయం అందించేందుకు టిడిపి ప్రభుత్వం దుల్హన్ పథకం అమలు చేసిందని రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్ అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పటు చేసిన ఆయన మాట్లాడుతూ 2015 నుండి 2019 మధ్య ఈ పథకం కింద అర్హుల సంఖ్య ప్రతి ఏడాంష పెరిగిందన్నారు. అప్పట్లో నాలుగేళ్లలో 40,302 మంది ముస్లిం యువతులకు రూ.201 కోట్ల సాయం అందించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. జగన్ సిఎం పీఠం ఎక్కాక నాలుగున్నరేళ్లలో సాయం అందించకుండా కాలయాపన చేశారని విమర్శించారు. ఎన్నికలకు నాలుగు నెలలు ఉండగా దుల్హన్ పథకాన్ని షాదీ తోఫాగా మార్చి మోసం చేస్తున్నారన్నారు.

మట్టి ట్రాక్టర్ల స్వైర విహారం

ప్రజాశక్తి-కాట్రేనికోన

ఇసుకు లోడుతో వెళుతున్న ట్రాక్టర్

సెలవు రోజు వచ్చిందంటే చాలు ఇసుకా సురులు రెచ్చిపోతున్నారు. అధికారులు ఇచ్చే సూచనలు పాటిస్తూ ఆదివారం తమ పనికానిస్తున్నారు. కాట్రేనికోన మండలం సత్తమ్మశెట్టు ప్రాంతం నుంచి శనివారం రాత్రి నుంచి మొదలుపెట్టి విరామం లేకుండా మండలంలో పలు ప్రాంతాలకు ఇసుకను సరఫరా చేస్తూ రూ.లక్షలు గడిస్తున్నారు. అధికారుల అండదండలు ఉండడంతో మట్టి ట్రాక్టర్లు రోడ్లపై వేగంగా పరుగులు తీస్తున్నాయి. సామాన్యుడు ఇంటిని నిర్మించుకునే క్రమంలో మట్టిని పట్టుకెళ్లాలంటే అధికారులు సవాలక్ష అంక్షలు విధిస్తారు. మరి అక్రమంగా తరలిస్తున్న ఈ మట్టి అక్రమ రవాణా వెనుక అంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికార పార్టీ నాయకులమని ప్లెక్సీలు వేయించి అడ్డదారులు తొక్కేవారికి నిబంధనలు వర్తించవా మండలంలోని మిగితా ట్రాక్టర్ల యాజమానులు గగ్గోలు పెడుతున్నారు. ఈ అక్రమ మట్టి రవాణాపై స్పందించిన ఎస్ఐ నాగేశ్వరరావు ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

ప్రమాదాలకు నిలయంగా ఏడిద రోడ్డు

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణంలోని కలువపువ్వు జంక్షన్ నుంచి బైపాస్ రోడ్డు జంక్షన్ వరకు ఉన్న ఏడిద రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. సుమారు కిలోమీటర్ పొడవున్న ఈ రోడ్డు గోతులతో ప్రమాదాలకు నెలవుగా ఉంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గోతులను తప్పించే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

ఉప్పలూరి సుబ్బారావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

కార్మికుల దిక్సూచి ఉప్పులూరి సుబ్బారావుకు ఎఐఎఫ్‌టియు ఆధ్వర్యాన ఆయన 99వ జయంతి సందర్భంగా ఆదివారం ఘనంగా నివాళి అర్పించారు. జనుపల్లిలో నిర్వహించిన సంతాప సభలో ఎఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తాబత్తుల నాగమణి మాట్లాడారు. సుబ్బారావు పరిశ్రమ కార్మికులు, పారిశుధ్య కార్మికుల ఆశాజ్యోతి అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. సుబ్బారావు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కార్మికుల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారన్నారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రంబాల సతీష్, దుర్గాప్రసాద్, వెంకటరాజు, రామ్‌కుమారి, కెవి.రెడ్డి పాల్గొన్నారు.